# కార్యకర్తలే బీఆర్ఎస్ బలం

- ఎన్నికల్లో సతీశ్‌కుమార్ విజయానికి సైనికుల్లా పనిచేయాలి
- ఎమ్మెల్యే నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధి
- యూత్ రాష్ట్రనాయకుడు వొడితల ఇంద్రనీల్ బాబు




సైదాపూర్ : వెన్కేపల్లిలో బీఆర్ఎస్‌లో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇంద్రనీల్ బాబు

సైదాపూర్, నవంబర్ 9: కార్యకర్తలే బీఆర్ఎస్ పార్టీ బలమని యూత్ రాష్ట్రనాయకుడు వొడితల ఇంద్రనీల్ బాబు అన్నారు. ఎన్నికల్లో పార్టీ విజయం కోసం గ్రామ స్థాయిలో ప్రతి ఒక్కరూ సైనికునిల్లా పని చేయాలని కోరారు. గురువారం మండలంలోని సైదాపూర్, వెన్కేపల్లి, దుద్దనపల్లి, సోమారం, ఎక్లాస్‌పూర్, లస్మన్నపల్లి, వెన్నంపల్లి గ్రామాల్లో బూత్ కమిటీ, సమన్వయ కమిటీ సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు హాజరైన ఇంద్రనీల్‌బాబు మాట్లాడుతూ, గతంలో గ్రామాలు ఎలా ఉన్నాయి? ఇప్పుడు మన ప్రభుత్వంలో ఎలా అభివృద్ధి చెందాయో ప్రజలు ఆలోచించాలని కోరారు. హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ నేతృత్వంలో నియోజకవర్గంలోని గ్రామాలు ప్రగతి బాట పట్టాయని పేర్కొన్నారు. కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు. ప్రతి పక్షాలు చెప్పే మాయమాటలను ప్రజలు విశ్వసించరని, పనిచేసే ప్రభుత్వానికే రానున్న ఎన్నికల్లో పట్టం కడుతారని పేర్కొన్నారు.

### భారీగా చేరికలు

మండలంలోని వెన్కేపల్లిలో 25మంది, ఎక్లాస్‌పూర్‌లో 15మంది వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్‌లో చేరగా వారికి యువనేత వొడితల ఇంద్రనీల్‌బాబు గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, వైస్ ఎంపీపీ రావుల శ్రీధర్‌రెడ్డి, సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, సర్పంచులు చంద శ్రీనివాస్, తాటిపల్లి యుగేంధర్‌రెడ్డి, కాయిత రాములు, అబ్బిడి పద్మారవీందర్‌రెడ్డి, కొత్త రాజిరెడ్డి, పైడిమల్ల సుశీలాతిరుపతి గౌడ్, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి, దిశ కమిటీ సభ్యులు బర్మావత్ శ్రీనివాస్‌నాయక్, ఓరుగంటి దేవేంద్ర, గౌడ సంఘం జిల్లా నాయకుడు అనగోని వీరన్నగౌడ్, ముదిరాజ్‌మహాసభ జిల్లా ఉపాధ్యక్షుడు రాయిశెట్టి చంద్రయ్య, నాయకులు కూతురు విద్యాన్‌రెడ్డి, మునిపాల రవీందర్, పూసాల అశోక్, తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, కొంకట సంపత్, పెరుమాండ్ల సురేశ్, పైడిపల్లి అరవింద్‌కుమార్, కొత్త సూర్యప్రకాశ్‌రెడ్డి, పోతిరెడ్డి హరీశ్‌రావు, తాళ్లపల్లి నరేశ్, బోనగిరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ కేసీఆర్ పథకాలు



చిగురుమామిడి: ఇందుర్తిలో ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు, నాయకులు

చిగురుమామిడి, నవంబర్ 9: సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ అందుతున్నాయని బీఆర్ఎస్ మండల మహిళా అధ్యక్షురాలు అందె సుజాత, సర్పంచు లు సన్నిల్ల వెంకటేశం, బెజ్జంకి లక్ష్మణ్ పేర్కొన్నా రు. గురువారం మండలంలోని చిగురుమామిడి, ఇందుర్తి, గాగిరెడ్డి పల్లె తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ గ్రామ కమిటీల ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. బీఆర్ఎస్‌తోనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. పదేండ్లలో చేపట్టిన పథకాలే మరోసారి బీఆర్ఎస్‌ను గెలిపిస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఇక్కడ గ్రామాధ్యక్షులు ఆకవరం శివప్రసాద్, ఎస్కే సిరా జ్, కల్వల సంపత్ రెడ్డి, నాయకులు తోట సతీశ్, కల్వల రాజేశ్వర్ రెడ్డి, అన్నాడి మల్లికార్జున్ రెడ్డి, ఆకుల మొగిలి, సర్వర్ పాషా, అందె పోచయ్య, ముక్కెర సదానందం, వార్డు సభ్యులు అప్పాల యశోద, చింతపూల శ్యామల, సుధగోని శ్రీనివాస్, ఆకుల శ్రీనివాస్, బురికి ప్రభాకర్ పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్రచారం ముమ్మరం

సైదాపూర్, నవంబర్ 9: మండలంలోని ఎల్లంపల్లితో పాటు పలు గ్రామాల్లో బీఆర్ఎస్ హుస్నాబాద్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌కు మద్దతుగా పార్టీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటు వేసి సతీశ్ కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఎల్లంపల్లిలో సర్పంచ్ గుండేటి సునీతారాణీజయకృష్ణ ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించి ఓటు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



సైదాపూర్: ఎల్లంపల్లిలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ గుండేటి సునీతారాణి

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-హుస్నాబాద్ మున్సిఫ్‌కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణతేజ్**

హుస్నాబాద్, నవంబర్ 9 : ప్రతి పౌరుడు చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని మున్సిఫ్‌కోర్టు అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కృష్ణ తేజ్ అన్నారు. గురువారం న్యాయ సేవా దినోత్సవంలో భాగంగా హుస్నాబాద్ ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జడ్జి మాట్లాడుతూ చట్టాలపై అందరికీ అవగాహన ఉండాలన్నారు. ర్యాగింగ్, ఈవ్ టీజింగ్‌కు పాల్పడడం, అసాంఘిక కార్యకలాపాల్లో పాల్గొనడం చట్టరీత్యా నేరమన్నారు. సమావేశంలో కళాశాల ప్రిన్సిపాల్, దేవస్వామి, అధ్యాపకులు రణధీర్, చంద్రశేఖర్, ఎస్ఎస్ రాజు, సత్యనారాయణ, రాజిరెడ్డి, విద్యాసాగర్, ఎల్లయ్య, అశోక్, సదాశివ్, చంద్రమోహన్, వాల్య, మమత, వెంకటేశ్, వెంకట్, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం



గోపాల్‌పూర్‌లో బతుకమ్మలను ఎత్తుకున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్, మాజీ మంత్రి పెద్దిరెడ్డి



దామెర సభకు భారీగా హాజరైన గ్రామస్తులు

- నాడు కరువు.. నేడు ధాన్యాగారం
- ఆలోచించి ఓటు వేయండి
- హుస్నాబాద్ ఎమ్మెల్యే అభ్యర్థి వొడితెల సతీశ్‌కుమార్

ఎల్కతుర్తి, నవంబర్ 9 : అభివృద్ధి, సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌తోనే సాధ్యమవుతాయని హుస్నాబాద్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని దామెర, చింతలపల్లి, ఇందిరానగర్, గోపాల్‌పూర్, బావుపేట, ఆరెపల్లి, గుంటూర్‌పల్లి, తిమ్మాపూర్ గ్రామాల్లో మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి, జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్‌తో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు బతుకమ్మలు, బోనాలు, కోలాట నృత్యాలతో స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడక ముందు తెలంగాణ ఎలా ఉందో, ఇప్పుడు సీఎం కేసీఆర్ ఎలా అభివృద్ధి చేశారో ప్రజలు ఆలోచన చేయాలన్నారు. నాడు కరువు కాటకాలతో తల్లడిల్లిన తెలంగాణ ఇప్పుడు పుష్కలంగా సాగునీరు, ఉచిత కరెంట్, రైతుబంధు పథకాలతో ధాన్యాగారంగా విరజిల్లుతున్నదన్నారు. దేవాదుల నీటితో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశామన్నారు. గృహలక్ష్మి, దళితబంధు పథకాలను ప్రతిఒక్కరికీ అందిస్తానని, ఎవరూ అధైర్యపడవద్దని హామీ ఇచ్చారు. బీఆర్ఎస్ రాష్ట్రంలో హ్యాట్రిక్ సాధించి మళ్లీ సీఎం కేసీఆర్ అవుతారన్నారు. రుణమాఫీ, సంక్షేమ పథకాలు ఆపాలని కాంగ్రెస్ నేత ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఈసీకి ఫిర్యాదు చేయడంతోనే పథకాలు ఆగాయని, ఎన్నికల తర్వాత కొనసాగిస్తామని తెలిపారు.

### నియోజకవర్గంలో పరాయి పాలన వద్దు :

**-మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి**

నియోజకవర్గంలో పరాయి వారు పోటీ చేస్తే ఓట్లు ఎలా వేస్తామని, ఏ పని కావాలన్నా కరీంనగర్‌కు వెళ్లి సమస్యలు చెప్పుకోవాల్సి వస్తుందని మాజీ మంత్రి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. ఆయా గ్రామాల్లో పెద్దిరెడ్డి మాట్లాడుతూ ఆత్మగౌరవంతో ఇంటి వారినే గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. ఎంపీగా ఏమీ చేయలేని వ్యక్తి ఇప్పుడు ఎమ్మెల్యేగా చేస్తానంటే ప్రజలు నమ్మడానికి సిద్ధంగా లేరన్నారు. మళ్లీ ఎమ్మెల్యేగా సతీశ్‌కుమార్‌ను గెలిపించేందుకు ప్రజలు కంకణం కట్టుకున్నారని, లక్ష మెజార్టీతో గెలుస్తారని అందులో అనుమానం లేదన్నారు. అనంతరం జడ్పీ చైర్మన్ మారెపల్లి సుధీర్‌కుమార్ మాట్లాడుతూ.. దేశంలో కాంగ్రెస్ 3, బీజేపీ 14 రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నాయని, తెలంగాణ కంటే ఆ రాష్ట్రాల్లో అభివృద్ధి, సంక్షేమంలో ముందున్నాయని నిరూపిస్తే జడ్పీ చైర్మన్ పదవికి రాజీనామా చేస్తానని, దీనిపై చర్చకు రావాలని సవాల్ చేశారు. బాగు పడుతున్న తెలంగాణను నాశనం చేయడానికే ఆ పార్టీలు చూస్తాయే తప్ప మనపై ప్రేమతో కాదన్నారు. కాంగ్రెస్ గ్యారెంటీలను ప్రజలు నమ్మడం లేదని, మతతత్వ పార్టీ బీజేపీతో అభివృద్ధి సాధ్యం కాదన్నారు. కరీంనగర్‌లో చెల్లని రూపాయి హుస్నాబాద్‌లో ఎలా చెల్లుతుందని ప్రశ్నించారు. నియోకవర్గం అభివృద్ధి చెందాలంటే సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

# పరిపాలన దక్షతలో కేసీఆర్‌కు సరిలేరు

- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- బీఆర్ఎస్‌లో చేరిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు

అక్కన్నపేట, నవంబర్ 9 : పరిపాలన దక్షతలో సీఎం కేసీఆర్‌కు ఎవరూ సరిలేరని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ అన్నారు. గురువారం అక్కన్నపేట బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి చెరుకు సంపత్, మరో 25 మంది యువకులు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు కలిసి, మెలిసి పనిచేసి బీఆర్ఎస్ ఎన్నికల విజయంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పాలనలో దేశం ఆగమైందన్నారు. 60 ఏండ్లలో చేయని అభివృద్ధి, సంక్షేమాన్ని కేసీఆర్ తొమ్మిదేండ్లలో చేసి చూపారని కొనియాడారు. ప్రతిపక్షాలకు ఓటు ద్వారా ప్రజలు గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. అంతకు ముందు మండలంలోని కట్కూరులో ఏర్పాటు చేసిన సమావేశంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ కెప్టెన్ లక్ష్మీకాంతరావు సమక్షంలో కాంగ్రెస్ నుంచి సుమారు 20మంది బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో హుస్నాబాద్ బీఆర్ఎస్ ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలోత్ బీలూనాయక్, తక్కళ్లపల్లి రాజగోపాల్‌రావు, జిల్లెల గాల్‌రెడ్డి, అక్కన్నపేట టౌన్ అధ్యక్షుడు నక్క రాజు, సోషల్ మీడియా కన్వీనర్ మిట్టపల్లి రాజు, కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్లు

హుస్నాబాద్ టౌన్, నవంబర్ 9 : పట్టణంలోని ధాన్యం కొనుగోళ్లు కొనసాగుతున్నాయి. సింగిల్ విండో ఆధ్వర్యంలో పట్టణంలో మూడు ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో మాదరిగానే వ్యవసాయ మార్కెట్ కమిటీ, నాగారం రోడ్డు, ఆరపల్లిలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఆయా కేంద్రాల్లో ధాన్యాన్ని తూకం వేసి అక్కడి నుంచి ఆయా రైస్‌మిల్లులకు తరలిస్తున్నట్లు హుస్నాబాద్ సింగిల్‌విండో సీఈవో తిరుమల తెలిపారు.